



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 4 మే 2025 పేజీలు 8




## ప్రపంచంలో నెంబర్ వన్ సిటీగా

# అమరావతి

- రాబోయే కాలంలో ఏఐ, ఐటీ, క్యాంటం కంప్యూంటింగ్‌లకు కేరాఫ్‌గా అమరావతి
- అమరావతి సభ విజయవంతమైనందుకు ప్రజలు సంతోషించారు
- గత పాలకులు అమరావతిని భ్రమరావతి అని ఎద్దేవ చేశారు
- ప్రధాన మంత్రే స్వయంగా ముఖ్యమంత్రి పనితనానికి కితాబిచ్చారు
- సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి

వివరాలు 2లో

నీట్-2025 పరీక్షకు

## పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలి
- 28 పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక అధికారులు
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో



నేడు జిల్లాలో జరగనున్న

## నీట్ పరీక్షలు



- ఎలాంటి అవకతవకలు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలి
- కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

7

సమ్మర్ యాక్షన్ ప్లాన్ - 2025లో భాగంగా

## రూ.11.85 కోట్లు కేటాయింపు

**వేసవిలో తాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు : కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగర ప్రజలకు వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ - 2025లో భాగంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఇంజనీరింగ్ సిబ్బందితో శనివారం ఉదయం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్ ప్లాన్ - 2025లో భాగంగా రూ.11.85 కోట్లు కేటాయించారని తెలిపారు. నగరంలోని అన్ని హ్యాండ్ బోర్లు రిపేర్ చేసి, ఫ్లషింగ్ చేయించి పూర్తిగా పనిచేసేలా మార్పులు చేపట్టారని, 2

## ప్రతిష్టాత్మకంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలు

- ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభంకానున్న ఉత్సవాలు
- జల, సాహస క్రీడలు అద్భుతంగా నిర్వహించేలా ప్రణాళికలు
- రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



వివరాలు 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## నీట్-2025 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలి**

**28 పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక అధికారులు**

**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 03, మేజర్ న్యూస్ :** ఈ నెల 4వ తేదీ ఆదివారం నీట్-2025 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని.. అధికారులు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. వైద్య కళాశాలల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్-2025పై విజయవాడలోని రైతు శిక్షణ కేంద్రంలో శనివారం సెంటర్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నీట్ పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ లక్ష్మీశ సూచనలు చేశారు. జిల్లాలో 13,625 మంది అభ్యర్థులకు 28 కేంద్రాల్లో ఏర్పాట్లు చేయడం జరిగిందని, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరీక్ష జరుగుతుందన్నారు. అర్హత కలిగిన పీడబ్ల్యూడీ అభ్యర్థులకు సాయంత్రం ఆరు గంటల వరకు అవకాశముంటుందన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి అంశంపైనా పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకొని, చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా విధులు నిర్వర్తించాలన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి అధికారులు అడిగిన వివిధ సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. సిటీ కోఆర్డినేటర్, సెంటర్ సూపరింటెండెంట్, డిప్యూటీ సెంటర్ సూపరింటెండెంట్, అబ్జర్వర్లు, ఇన్విజిలేటర్లు.. ఇలా ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేసి ప్రతిష్టాత్మక పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక ఏర్పాట్లు, అభ్యర్థుల తనిఖీ ప్రక్రియ, బయోమెట్రిక్ హాజరు, కంట్రోల్ రూమ్ విధులు, సీటింగ్ అరేంజ్‌మెంట్, వీడియోగ్రఫీ, సీల్డ్ కవర్స్, నివేదికలు, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ నిర్వహణ తదితరాలపై శిక్షణ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శిక్షణ అధికారులు ఆదిశేషశర్మ, వెంకటేశ్వరరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ యాక్షన్ ప్లాన్ - 2025లో భాగంగా రూ.11.85 కోట్లు కేటాయింపు



నీటి ఎద్దడి, అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో అదనంగా హ్యాండ్ బోర్లు, పవర్ బోర్లు ఏర్పాటు చేశారని, నీటి సరఫరాకు ఉపయోగించే అన్ని మోటార్లను రిపేర్ చేసి పనిచేసే స్థితికి తీసుకువచ్చారని, నీటి సరఫరా నిలిచిపోయే పరిస్థితుల్లో తక్షణం మోటార్‌లను మార్చేందుకు స్టాండ్ బైగా అదనపు మోటార్లు, పంపులు కొనుగోలు చేశారని అన్నారు. నీటి పైప్‌లైన్‌లు, వాల్వ్‌ల్లో ఏవైనా నష్టం/విచ్ఛిన్నం చోటుచేసుకున్నపుడు వెంటనే మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన పైప్, వాల్వ్ స్పేర్ మటీరియల్‌ను నిల్వలో ఉంచారని, హెడ్ వాటర్ వర్క్స్, బూస్టర్‌లకు జనరేటర్లు సరఫరా కోసం టెండర్లు ఖరారు చేసి, ఏజెన్సీని ఎంపిక చేశారని, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు వెంటనే ఉపయోగించేందుకు జనరేటర్లు సిద్ధంగా ఉంచారని, మోటార్లకు సంబంధించిన అన్ని ప్యానెల్ బోర్డులు సర్వీసింగ్ చేయబడి, అవసరమైన స్పేర్ పార్ట్స్ స్టాక్‌లో ఉంచబడ్డాయి, తద్వారా నీటి సరఫరాలో అంతరాయం జరగకుండా ఉంటుందని కమీషనర్ అన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడానికి టెండర్లు ఖరారు చేశారని, డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో అవసరానికి అనుగుణంగా నీటి సరఫరా చేస్తున్నారని, మరమ్మతులలో ఉన్న కంట్రోల్ వాల్వులను కొత్త వాల్వులతో భర్తీ చేశారాని, ఇవి ప్రధానంగా ఈఎల్ఎస్ఆర్‌లు, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లో అమలు చేస్తారని కమీషనర్ తెలిపారు. నీటిలో నాణ్యతను కాపాదేందుకు కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా ఈఎల్ఎస్ఆర్‌లు, జీఎల్ఎస్ఆర్‌లు, బూస్టర్ స్టేషన్ల వద్ద ఆన్లైన్ క్లోరినేటర్లు అమర్చారని, వేసవి కాలంలో ప్రయాణం చేసే ప్రజలకు తాగునీరు అందించేందుకు నగరంలో మొత్తం 81 చలివేంద్రాలు ఏర్పాటు చేశారని అన్నారు.

# ప్రపంచంలో నెంబర్ వన్ సిటీగా అమరావతి



**రాబోయే కాలంలో ఏఐ, ఐటీ, క్యాంటం కంప్యూటింగ్‌లకు కేరాఫ్‌గా అమరావతి**

**అమరావతి సభ విజయవంతమైనందుకు ప్రజలు సంతోషించారు**

**గత పాలకులు అమరావతిని భ్రమరావతి అని ఎద్దేవ చేశారు**

**ప్రధాన మంత్రే స్వయంగా ముఖ్యమంత్రి పనితనానికి కితాబిచ్చారు**

**సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి**

విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ : అమరావతి పునః ప్రారంభ సభ చాలా గొప్పగా విజయవంతం అయ్యిందని అందుకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ సంతోషించారని సమాచార పౌరసంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. బందరు రోడ్డులో గల మంత్రి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతిని దేవతల రాజధాని అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారన్నారు. దేవతలు సంచరించే చోట రాక్షసులు కూడా ఉండటం సహజమన్నారు. 5 కోట్ల మంది తెలుగువారు మద్దతు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉందని మంత్రి తెలిపారు. అమరావతిని భవిష్యత్తులో ఏఐ, ఐటీ, క్యంటం కంప్యూటింగ్ లకు కేంద్రంగా వర్ధిల్లే ముఖ్యమంత్రి చేస్తారన్నారు. రూ. 58,000 కోట్ల అభివృద్ధి పనులకు నిన్న ప్రధాన మంత్రి వేదిక నుంచి ప్రారంభించారన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తమ అనుభవంతో గాడిలో పెట్టగలరని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రాజధాని ప్రజలను నానా రకాలు గా ఇబ్బంది పెట్టి, అమరావతి ప్రజలను భయపెట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ను చూసి స్ఫూర్తి పొందానని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ అనటం ముఖ్యమంత్రి గొప్ప పనితనానికి నిదర్శనమన్నారు. దేశాన్ని గాడిలో పెట్టిన ఏకైక ప్రధాని మోదీ అని అన్నారు. పహల్గామ్ ఉగ్రమూకల దాడి విషయంలో ముఖ్యమంత్రి ప్రధాన మంత్రికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. అమరావతిని భ్రమరావతి అని గత పాలకులు విమర్శలు చేశారన్నారు. అమరావతి పునః ప్రారంభానికి ఆహ్వానించినా గత పాలకులు రాలేదన్నారు. గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటికైనా గుర్తించాలన్నారు. అమరావతి పునః. ప్రారంభ పనులు చాలా గొప్పగా మొదలయ్యాయన్నారు. అమరావతి పై విషం చిమ్మిన గత పాలకులు, స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలన్నారు. అలా చేస్తే తెలుగు ప్రజలు క్షమించక పోయినా దేవుడు అయినా వారిని క్షమిస్తాడేమోనన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తితోపాటు, పోలవరం బనకచర్ల నదుల అనుసంధాన ప్రాజెక్టు కూడా సాధ్యమేనని ముఖ్యమంత్రి నిరూపించారన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎకరాకు నీళ్లు అందిస్తారన్నారు.

యువతకు 20 లక్షల ఉపాధి కల్పించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అమరావతి పునః ప్రారంభ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలాదిమంది ప్రజలు గ్రామాల్లో ఉండిపోయారన్నారు. సభలో మోడీ చంద్రబాబు పనితీరుపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర అభివృద్ధి పై ఆయనకు ఉన్న కమిట్ మెంట్ ను తెలియజేస్తుందన్నారు. అమరావతి శక్తిని సాక్ష్యాత్తు ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించి కీర్తించారన్నారు. అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఎవరైనా ఉంటే దానిపై పోలీసుల విచారణలో బయటపడుతుందన్నారు. ఇప్పటి వరకు అమరావతి రాజధాని పై ఉన్న అనుమానాలు పటాపంచలు అయిపోయాయని దీన్ని రాష్ట్ర ప్రజలతోపాటు అందరూ గుర్తించారన్నారు. అమరావతి అంటే గత ప్రభుత్వానికి కడుపు మంట అని ఎద్దేవ చేశారు. అమరావతికి చట్ట బద్ధత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# ప్రతిష్టాత్మకంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలు



**ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభంకానున్న ఉత్సవాలు**

**జల, సాహస క్రీడలు అద్భుతంగా నిర్వహించేలా ప్రణాళికలు**

**రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగినపూడి బీచ్ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం మంత్రి నగరంలోని రహదారులు భవనాల అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టరు ఫరీన్ జైద్‌తో కలిసి మంగినపూడి బీచ్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సమావేశమై వారికి దిశా నిర్దేశం చేశారు. రేఖా చిత్రపటాన్ని పరిశీలించి ప్రదర్శనశాలలు ఫుడ్ కోర్టులు పార్కింగ్ జల క్రీడలు వైద్య శిబిరాలు పిల్లల వినోద క్రీడలు నిర్వహించే స్థలాల కేటాయింపు పై చర్చించారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుండి 18వ తేదీ వరకు తాత్కాలికంగా మంగినపూడి బీచ్ ఉత్సవాలను రాష్ట్ర ఉత్సవాలుగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. రాష్ట్రంలోనే చాలా విశాలమైన బీచ్ ఫ్రంట్ గలిగిన ప్రాంతం మంగినపూడి బీచ్ అన్నారు. ఇదివరకు తాము 2018 సంవత్సరంలో మంగినపూడి బీచ్ ఉత్సవాలను గొప్పగా నిర్వహించామనీ, ఆనాడు లక్షలాదిమంది ప్రజలు ఉత్సవాలలో పాల్గొన్నారన్నారు. భారత ప్రభుత్వం కూడా జాతీయ క్రీడలైన కయా కింగ్, బీచ్ కబడ్డీ పోటీలు నిర్వహించుటకు సమ్మతం తెలిపిందన్నారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఆహారపు అలవాట్లతో బీచ్ ఉత్సవాలను ఎంతో మధురమైన అనుభూతుల నిలిచిపోయే విధంగా నిర్వహిస్తామన్నారు.

జల క్రీడలు, సాహస క్రీడలు అద్భుతంగా నిర్వహించేందుకు కూడా ప్రణాళికలు రూపొందిస్తున్నామ న్నారు. ఉత్సవాలలో పాల్గొనేందుకు వచ్చే క్రీడాకారులకు గాని పర్యాటకులకు గాని కావలసిన వసతి సదుపాయాలను అతిథి గృహాలను సజావుగా కల్పించేం దుకు యజమానులతో మాట్లాడడం జరిగిందన్నారు. లక్షలాదిమంది ప్రజలు ఉత్సవాల్లో పాల్గొనేందుకు వస్తున్న దృష్ట్యా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కల గకుండా చేయాలని అధికారులకు సూచించామన్నారు. మరో రెండు లేదా మూ డు రోజుల్లో బీచ్ ఉత్సవాలు ఖరారై ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తామన్నారు. ఈ ఉత్సవాలను రాష్ట్రస్థాయి ఉత్సవాలుగా నిర్వహిస్తామని జాతీయస్థాయి క్రీడాకారులు పాల్గొంటారని, అందరి దృష్టి ఆకర్షించే విధంగా ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

# దక్షిణ జోన్ టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్ రన్నరప్‌గా తెలంగాణ వాసి వివేక్ సింగ్



ఎడమ నుండి కుడివైపు: వి. ఎస్. వివేక్ సింగ్ - రన్నరప్ (తెలంగాణ), కిషన్ ఆర్ - విజేత (కర్ణాటక నుండి), హితాషా ఎస్ - మహిళా విజేత (కర్ణాటక నుండి), సబీనా ఏ - మహిళా రన్నరప్ (తమిళనాడు నుండి), ఏఆర్‌సీ మొదటి దక్షిణ భారత టెన్‌పిన్ బౌలింగ్ పోటీ

**విజయవాడ మేజర్ న్యూస్ :** దక్షిణ జోన్ టెన్‌పిన్ బౌలింగ్ టోర్నమెంట్‌లో కర్ణాటకకు చెందిన కిషన్.ఆర్, హితాషా సిసోడియా విజేతలుగా నిలవగా.. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన యువకుడు వి.ఎస్.వివేక్ సింగ్ రన్నరప్‌గా నిలిచాడని తెలంగాణ టెన్‌పిన్ బౌలింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి తెలిపారు. బెంగళూరులోని చర్చ్ స్ట్రీట్‌లోని అమీబా బౌలింగ్ సెంటర్‌లో ఏప్రిల్ 28 నుంచి మే 1వ తేదీ వరకు ఏఆర్సీ సహకారంతో జరిగిన ఈ టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో ఫైనల్‌లో

## విజేతను అభినందించిన టెన్‌పిన్ బౌలింగ్ ఫెడరేషన్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ అజయ్ సింగ్

కిషన్.ఆర్ (కర్ణాటక) మొదటి స్థానంలో ఉన్న వివేక్ సింగ్ (తెలంగాణ)పై తలపడి ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో కేవలం 5 పిన్స్ తేడాతో విజయం సాధించాడని తెలిపారు. రెండు గేమ్‌ల మొత్తం స్కోరు ఆధారంగా నిర్ణయించిన ఈ పోరులో మొదటి గేములో కిషన్ 179 స్కోరు చేసి వివేక్ (159)పై 20 పాయింట్ల ఆధిక్యం సాధించాడని పేర్కొన్నారు. రెండో గేమ్‌లో వివేక్ సింగ్ 189, కిషన్ 174 స్కోరు చేయగా, మొత్తం 353-348 స్కోరుతో కిషన్ టైటిల్ గెల్చుకున్నాడని వెల్లడించారు. ముందు జరిగిన స్టెప్‌లాడర్ రౌండ్‌లో భాగంగా.. మ్యాచ్ 1లో 5వ సీడ్ పర్వేజ్ అహ్మద్ (కర్ణాటక) 364 స్కోరుతో, లలిత్ కుమార్ (తెలంగాణ- 327), ఈశ్వర్‌రావు (కర్ణాటక- 324)పై విజయం సాధించాడని తెలిపారు.

అలాగే మ్యాచ్ 2లో భాగంగా 4వ సీడ్ నవీన్ సిద్ధాం (తెలంగాణ) 395 స్కోరుతో విజయ్ పంజాబీ (కర్ణాటక- 303), అబ్దుల్ ముజీబ్ (ఆంధ్రప్రదేశ్- 365)పై గెలిచాడని అన్నారు. అదేవిధంగా సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లో కిషన్.ఆర్ (394) నవీన్ సిద్ధాం (340), పర్వేజ్ అహ్మద్ (366)పై గెలిచి ఫైనల్‌కు ప్రవేశించాడని తెలిపారు. అలాగే మహిళల విభాగంలో ఫైనల్‌లో హితాషా సిసోడియా (కర్ణాటక) అత్యుత్తమ ప్రదర్శనతో టైటిల్ గెలుచుకున్నారు. మొదటి గేమ్‌లో 3వ సీడ్ సనా సలీం (తమిళనాడు) 172 స్కోరుతో స్వల్పంగా ఆధిక్యంలో ఉన్నా, రెండో గేమ్‌లో హితాషా మూడు ఫ్రేములు మూసి, అనంతరం నాలుగు స్ట్రైక్స్‌తో 199 స్కోరు చేసి విజయం సాధించిన్నారు. మొత్తం స్కోరులో హితాషా 366, సబీనా అధికా (తమిళనాడు) 352, సనా 319 సాధించారని పేర్కొన్నారు.

పురుషుల విభాగానికి సంబంధించి (6 గేముల సగటు స్కోరు) వివేక్ సింగ్ (తెలంగాణ)-196.7, పురుషులు (18 గేముల సగటు) వివేక్ సింగ్ - 189.1, మహిళలు (12 గేముల సగటు) హితాషా సిసోడియా- 167.4 సాధించారు. ఈ సందర్భంగా విజేతలను కర్ణాటక స్టేట్ టెన్‌పిన్ బౌలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.కన్నన్, టెన్‌పిన్ బౌలింగ్ ఫెడరేషన్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ అజయ్ సింగ్ తదితరులు అభినందించారు.




## సామ్‌సంగ్ గెలాక్సీ ఏ, ఎం, ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లపై అద్భుతమైన డీల్స్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ పరిమిత-కాల ఆఫర్‌లో భాగంగా ఎంపిక చేసిన గెలాక్సీ ఏ, ఎం, ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లపై అద్భుతమైన తగ్గింపులను ప్రకటించింది. వాస్తవ ధర రూ. 42999గా ఉన్న గెలాక్సీ ఏ55 5జి, ఈ నెల 1 నుండి రూ. 26999కి అందుబాటులో ఉండనుంది. గెలాక్సీ ఏ 35 5జి ఇప్పుడు కేవలం రూ. 19999కే అందుబాటులో ఉంటుంది. గెలాక్సీ ఎం 16 5జి, గెలాక్సీ ఎఫ్16 5జి, గెలాక్సీ ఎం 06 5జి, గెలాక్సీ ఎఫ్ 06 5జి కూడా గొప్ప తగ్గింపు ధరల్లో లభ్యమవుతాయి.

## చావా సురేంద్రబాబుకు పలువురు నివాళులు



**నందిగామ, మే 3, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరి వెంకటరమణ మేనమామ సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ చావా సురేంద్రబాబు అనారోగ్యంతో మృతి చెందారు. పార్థివ దేహాన్ని మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి సందర్శించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొండూరు వెంకటరమణ, అమ్మినేని జ్వాలా ప్రసాద్, మహంకాళి పాల్గొన్నారు.



## మోర్ల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కాగిత పరామర్శ

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్, కుమారులు మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు మోర్ల శివలను పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ శనివారం సాయంత్రం పరామర్శించారు. మోర్ల ప్రసాద్ సతీమణి మల్లేశ్వరి ఇటీవల మరణించటంతో వారి గృహానికి వచ్చి మల్లేశ్వరి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పరిశె మౌళి, మార్గాని చంద్రం, జన్ను సాంబయ్యలు ఉన్నారు.

## మచిలీపట్నం పోతేపల్లి శక్తి వైన్స్ వద్ద మహిళలు ఆందోళన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నివాస ప్రదేశాలలో వైన్స్ షాపుకు పర్మిషన్ ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన స్థానికులు.శక్తి వైన్స్ ముందు బైఠాయించి, వైన్స్ షాపుకు వ్యతిరేకంగా నినాదాలు చేసిన స్థానికులు,మహిళలు. పోతేపల్లిలోని శక్తి వైన్స్ ను తొలగించాలని ఇప్పటికే ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, హోం మంత్రి అనితకు ఫిర్యాదు చేసిన స్థానికులు. అధికారులు పట్టించుకోకపోవడంతో వైన్ షాప్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించిన స్థానిక మహిళలు.వైన్ షాప్ యాజమాన్యం,స్థానికుల మధ్య వాగ్వాదం జరిగింది,పోలీసులు రంగ ప్రవేశంతో సద్దుమణిగిన ఆందోళన.

## నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు

**జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా అభివృద్ధికి నియోజకవర్గాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని తన చాంబర్లో ఆయన 2047 విజన్ ప్రణాళికల తయారీపై వివిధ నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో సమావేశమై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళిక అమలుకు జిల్లాలో క్షేత్రస్థాయి పరిస్థితులు, అవసరాలను పరిగణలోకి తీసుకొని నియోజకవర్గాల వారీగా ప్రణాళికలను రూపొందించాలని సూచించారు.జిల్లాలోని ఆయా నియోజకవర్గాల రూపురేఖలు మార్చే విధంగా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ రంగాలుగా గుర్తించిన వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు, ఇంచార్జ్ సిపిఓ పద్మజ, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, డి ఆర్ డి ఎ పి డి హరిహరనాథ్, మార్కెడ్ డిఎం మురళి కిషోర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు షేక్ షాహిద్ బాబు, మార్కెటింగ్ ఏడి నిత్యానంద తదితరులు పాల్గొన్నారు.

## మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాగునీరు సరఫరా



**కోడూరు మేజర్ న్యూస్ :** వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో తీర గ్రామాల దాహం తీర్చేందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఉచిత తాగునీరు సరఫరా చేశారు. శనివారం కోడూరు మండలం బసవవానిపాలెం, ఇరాలి గ్రామాలకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేశారు. మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

## నిరసనకు అనుమతి ఇవ్వండి



**మొవ్వ (మే 3) మేజర్ న్యూస్:** రాష్ట్ర ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఈనెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి అనుమతి నివ్వాలని ఏపీటీఎఫ్ పూర్వపు మొవ్వ సమితి ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నేతలు తహసీల్దార్ కే.మస్తాన్‌కు వినతిపత్రం అందించారు. ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం పిలుపుమేరకు ఈనెల 5వ తేదీన నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు సంఘ నేతలు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నేతలు కోరారు. పూర్వపు సమితి ఏపీడీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నేతలు ఏ సురేష్ బి.మాణిక్యాలరావు పి.దుర్గాప్రసాద్ ఎడి.ఇంతియాజ్ యాపిల్ శ్రీనివాసరావు వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి జనసేన అధ్యక్షుడు బొందలపాటి వీరబాబు పర్యవేక్షణలో దాతల సహకారంతో శనివారం స్థానిక బస్టాండ్ సెంటరులో మజ్జిగ పంపిణీ జరిగింది. పెదకళ్లేపల్లి గ్రామానికి చెందిన బడే శ్రీరామ్ జ్ఞాపకార్థం సోదరుడు బడే శ్యామ్ కిషోర్ మజ్జిగ పంపిణీని ఏర్పాటు చేశారు. చల్లపల్లి ఎస్ఐ పివిఎస్.సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోవివేకానంద కళాశాల ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్ బాబు, జనసేన పార్టీనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. మరో రెండు రోజులపాటు మజ్జిగ పంపిణీని నిర్వహించనున్నట్లు శ్యామికిషోర్ తెలిపారు.

# విద్యార్థులే సమాజానికి పునాదిరాళ్లు







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సహాయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసిన ఉచిత కరాటే, డాన్స్, యోగ వేసవి శిబిరాన్ని కృష్ణా జిల్లా డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ తోట ఏసు పాదం శనివారం సాయంత్రం ప్రారంభించారు.. ఈ సందర్భంగా డిఆర్ఓ చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ వేసవి పురస్కరించుకుని విద్యార్థులకు ఉచితంగా ముఖ్యమైన యోగా కరాటే డాన్స్ వంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లలను బాల్యం నుండి క్రమశిక్షణతో పెంచినప్పుడు వారు ఉత్తమ సమాజానికి పునాదిరాళ్లు అవుతారని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లల్లో ఉన్న టాలెంట్లను గుర్తించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సహాయ ఫౌండేషన్ లీగల్ సెల్ చైర్మన్ లంకి శెట్టి బాలాజీ మాట్లాడుతూ సహాయ ఫౌండేషన్ 1796వ కార్యక్రమాన్ని మచిలీపట్నంలో ప్రారంభించడం జరిగిందని సమాజంలో ఏది అవసరమో గుర్తించి ఆ కార్యక్రమాలు ఉచితంగా అందించడం తమ సంస్థ ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు. 18 సంవత్సరాల నిండకుండా పిల్లలు వాహనాలు నడపకూడదని చట్టం పట్ల అందరు అవగాహన కలిగి ఉండాలని బాలాజీ అన్నారు ప్రోక్సా చట్టం గురించి బాలాజీ తెలియజేశారు. మరో ముఖ్య అతిథి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ తోట ఏసుపాదం మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా విద్యార్థుల ఉన్నత తరగతులకు 7,50, 000 వరకు ఏ విధమైన హామీ లేకుండా ఎడ్యుకేషనల్ రుణాలు తమ బ్యాంకు ద్వారా అందిస్తున్నామని తెలియజేశారు వేసవి పురస్కరించుకుని సమయం వృధా చేయకుండా సహాయ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ భాష మాట్లాడుతూ పేదవాడి గుండె చప్పుడు సహాయ ఫౌండేషన్ అని తమ సంస్థ ద్వారా అన్ని రకాల వితరణలు రక్తదాన శిబిరాలు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రతిరోజు 15 రూపాయలకే పేదలకు వృద్ధులకు గర్భిణీ స్త్రీలకు భోజనం అందిస్తున్నామని తెలియజేశారు. పెడన మచిలీపట్నం నియోజకవర్గాల్లోని విద్యార్థిని విద్యార్థులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. సహాయ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మామిడి ప్రసాద్ మాట్లాడుతూ పేదవారికి సహాయం అందించటమే సహాయ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుండి 7 గంటల వరకు ఉచితంగా డాన్స్ యోగ కరాటే విద్యార్థులకు అందిస్తున్నామని తెలియజేశారు. కోన నాగార్జున మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో ఏ స్వచ్ఛంద సంస్థ చేయని అనేక సహాయ కార్యక్రమాలు సహాయ ఫౌండేషన్ అందిస్తుందని గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి ఉత్తమ సేవా సంస్థగా గుర్తింపు పొందటం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన కరాటే డాన్స ను డిఆర్ఓ, ఇతర పద్ధతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో కోన వెంకటేశ్వరమ్మ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాలికలు మంచిచెడుల గురించి అవగాహన పెంచుకోవాలి

### కిశోర వికాసం శిక్షణా తరగతులు ప్రారంభం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** బాలికలకు ఎదురయ్యే సమస్యలను, మంచిచెడులను ముందుగానే వివరించటం ద్వారా భవిష్యత్లో వారు సమయస్ఫూర్తిగా వ్యవహరించేందుకు అవకాశం ఉంటుందని ఐసీడీఎస్ సూపర్వైజర్ సిహెచ్. ఆదిలక్ష్మి అన్నారు. కిశోర వికాసం వేసవి శిక్షణా తరగతులను స్థానిక పార్వతమ్మతోటలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడుతూ, ఈనెల 2వ తేదీ నుంచీ జూన్ 10వ తేదీ వరకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో వారానికి రెండు రోజుల చొప్పున తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి సెషన్లో భాగంగా మహిళా సంరక్షణ కార్యదర్శి వేమూరి లావణ్య ఫెసిలిటేటర్గా వ్యవహరించి తొలుత కౌమార బాలికలకు నాయకత్వపు లక్షణాలను పెంపొందించేలా వారికి శిక్షణ ఇచ్చారు. వారితో పాటలు పాడించి డ్యాన్స్ చేయించారు. తరగతి గదిలో పాటించాల్సిన నియమాలను వివరించారు. వేసవి దృష్ట్యా ఆరోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



రామానగరం సచివాలయం 3 పరిధిలో జరిగిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ విశ్రాంతమ్మ పాల్గొని కిశోర బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రేమలత, దుర్గాభవాని,అంగన్వాడీ కార్యకర్తలు సుజాత, రోజారాణి, సరిత, లీలావతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




### క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డులు అందజేత

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలో ఈ సంవత్సరం చేసిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డులను మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డి సీ యం ఎస్. చైర్మన్ బండి రామకృష్ణ సమక్షంలో క్రియాశీలక సభ్యత్వ ఐడి కార్డులను మచిలీపట్నం నియోజకవర్గంలోని క్రియాశీలక సభ్యత్వాలు చేయించిన వాలంటీర్లకు కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన జనసేన పార్టీ ప్రతినిధులు జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో వాలంటీర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ జనసేన పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు గడ్డం రాజు డివిజన్ ఇన్చార్జులు క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసిన వాలంటరీలు పాల్గొనడం జరిగింది.

### దేవరకోటలో భూసార పరీక్షలు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బృందం దేవరకోట గ్రామంలో మట్టి నమునాల సేకరణ, భుసార పరిక్షల ముక్య ఉద్దేశం పై నైపుణ్య ప్రదర్శనలు నిర్వహించారు. సమన్వయకర్త డా. డి. సుధారాణి మాట్లాడుతూ మట్టి నమూన సేకరణ, మట్టి పరిక్షల వలన ఉపయోగం, భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వాడకం గురించి వివరించారు. సస్యపోషణ శాస్త్రవేత్త డా. యం. వెంకట లక్ష్మి మాట్లాడుతూ మట్టి పరీక్షలు చెయ్యడం వలన ఉదజని సూచిక, లవణ సూచిక, నత్రజని, బాస్వరం, పోటాష్, సూక్ష్మ పోషకాలను ఎంత మోతాదులో ఉంటాయో అలాగే సమస్యాత్మక నేలలు గురిచి మట్టి పరిక్ష చేయడం వలన తెలుస్తుందన్నారు. నైపుణ్య ప్రదర్శనలతో గ్రామంలో మట్టినమునాలు సేకరించడం జరిగింది. కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాలలో భుసార పరిక్షా కేంద్రంలో భుసార పరిక్షలు జరుగుతునాయి రైతులకి మట్టి పరిక్షలు చేయించుకోవాలి అనుకున్నవారు కే.వి.కే, ఘంటసాలకు సంప్రదించాలన్నారు. రైతులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేస్తున్న పోలీసు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖలో అత్యున్నత సేవలు అందించి,నేడు పదవీ విరమణ చేయుచున్న పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు,ఏఆర్ అడిషనల్ ఎస్పీ సత్యనారాయణతో కలిసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ముందుగా పదవీ విరమణ చేయుచున్న సిబ్బందికి శాలువాలు, పూలదండలతో సత్కరించివారి కుటుంబ సభ్యులు, సిబ్బంది సమక్షంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాటలాడుతూ కుటుంబంతో కంటే పోలీస్ శాఖలోకి ప్రవేశించిన నాటి నుండి నేటి వరకు అహర్నిశలు ప్రజాక్షేమం కోసం కృషి చేసి, గౌరవ ప్రదంగా, మర్యాద పూర్వంగా పదవి విరమణ పొందడం అదృష్టమని, ఇలా పదవీ విరమణ పొందడం బాధగానే ఉంటుందని, జీవితంలో ఉద్యోగం అన్న తరువాత పదవి విరమణ పొందడం కూడా ఉంటుందని, ఉద్యోగంలో మొదటి రోజు ఎలా సంతోషంగా ఉంటామో చివరి రోజున కూడా అంతే ఉత్సాహంగా ఉండాలని, సెలవులు ఉన్నా తీసుకోలేని పరిస్థితిలో కూడా డ్యూటీ చేస్తూ బందాలకు, అనుబంధాలకు, ముఖ్యమైన కార్యక్రమాలకు దూరమై, ఎన్నో భాధలు, బాధ్యతలు ఉన్నా అన్నిటిని మరిచిపోయి పోలీస్ ఉద్యోగాన్ని ప్రతి క్షణం ఒక ఛాలెంజ్గా తీసుకొని ఈ పోలీస్ వ్యవస్థకు మంచి సేవలు అందించిన మిమ్మల్ని డిపార్టుమెంటు మరిచిపోదని తెలిపారు. పదవి విరమణ పొందిన తరువాత మీ కుటుంభ సభ్యులతో మిగిలిన శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడుపుతారని ఆశిస్తున్నాను. పదవి విరమణ పొందిన తరువాత కూడా మీకు ఏదైనా సమస్యలు వస్తే పోలీస్ శాఖ తలుపులు ఎప్పుడూ తెరిచే వుంటుందని మీ సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటామని, మిగిలిన మీ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో బంధు మిత్రులతో ఆనందమయంగా గడపాలని, ఆరోగ్యం విషయంలో ప్రముఖ శ్రద్ధ కనబరచాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో బందరు డిఎస్పి సిహెచ్ రాజా, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, చిలకలపూడి సీఐ అబ్దుల్ నబీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్ కుమార్, రవి కిరణ్ ఇతర పోలీసు అధికారులు, పదవి విరమణ చెందిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## సచివాలయాలకు ఆధార్ కిట్స్ అందజేత

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం కలెక్టరేట్‌లో ఛాంబర్‌లో జిల్లాలో 26 సచివాలయాలకు 17 రకాల పరికరాలతో కూడిన 26 ఆధార్ కిట్స్ ను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ డిజిటల్ అసిస్టెంట్లకు అందజేశారు. అదేవిధంగా జిల్లాలో 508 సచివాలయాలకు వాట్సాప్ మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వ సేవలు అని స్టాండ్స్ ను సచివాలయం సిబ్బందికి అందజేసిన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ రవికాంత్,ఏపీ ఆన్లైన్ కోఆర్డినేటర్ రామ్మోహన్ రావు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ విజయ్ కుమార్‌ని సత్కరించిన మిత్రబృందం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ డాక్టర్ దాసరి విజయ్ కుమార్ ను చిన్న నాటి మిత్రులు శనివారం దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిత్రబృందం మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో పేదవారికి ఆహారం పంపిణీ చేయడం, హాస్పిటల్ చూపించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపడం తో పాటు వరదల సమయంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి భోజన సదుపాయాలు సమకూర్చారు. చూడటం, అన్ని విధాల సహాయంగా ఉంటూ గ్రామ ప్రజలకు సహాయం చేసిన సేవలకు గాను డాక్టరేట్ ఇచ్చి గౌరవించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లుక్క శ్రీనివాస్, కూనపరడ్డి పరశురాం, బాలకృష్ణ, ఆంజనేయులు, శివరామకృష్ణ తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహా స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై సమీక్ష



**జగ్గయ్యపేట /వేదాద్రి, మే3, మేజర్ న్యూస్ :** వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానములో ది. 07-05-2025 నుండి 14-05-2025 వరకు నిర్వహించబోవు వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా ది. 11-05-2025 ఆదివారం జరుగు శ్రీ స్వామి వారి కళ్యాణ ఉత్సవములకు విచ్చేయు భక్తులకు కల్పించవలసిన సౌకర్యములు, చేయవలసిన ఏర్పాట్లు గురించి ది. 03-05-2025 సాయంత్రం గం. 4 లకు నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కె. బాలకృష్ణ వారి అధ్యక్షతన దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కానూరి సురేష్ బాబు, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరా దత్తు వారి తరుపున పి. రాంప్రసాద్ సమక్షములో సమీక్షా సమావేశం నిర్వహించటమైనది.ఈ సమీక్ష సమేవేశములో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు అనగా పోలిస్, ఆర్& బి, ఎక్సైజ్ శాఖ, ఫిషరీష్, ఎలక్ట్రిసిటి, మండల పరిషత్, గ్రామా పంచాయితీ వారు, మెడికల్, ఫైర్, ఆర్.టి.సి., ఆర్.డబ్ల్యు.యస్ శాఖల అధికారులు పాల్గొని ఆయా శాఖల నుండి తగు ఏర్పాట్లు చేయగలమని తెలియజేసారు.ఈ రోజు అనగా ది. 03-05-2025 న శాశన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల చేతుల మీదుగా 2025 వార్షిక బ్రహ్మోత్సవముల ఆహ్వాన పత్రికను ఆవిస్కరించినారు. తదుపరి దేవస్థాన కార్యనిర్వహణాధికారి, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త తరుపున పి. రామ్ ప్రసాద్ కె.డి.సి.సి. చైర్మన్ నెట్టం రఘురామ్ ని, జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానుని, శ్రీరామ్ ధనుంజయ ని మర్యాద పూర్వకముగా కలిసి వారికి శ్రీ స్వామి వారి కళ్యాణ ఆహ్వాన పత్రికను అందజేసినారని తెలియజేయడమైనది.

# కూచిపూడి ఆర్థిక అభివృద్ధికి, ఆదాయం పెంపుదలకు రూ.5 కోట్లు కేటాయింపు

### జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ



మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఈ ఆర్థిక సంవత్సరంలో కూచిపూడి గ్రామాన్ని ఆర్థికంగా అభివృద్ధి పరచడంతో పాటు ఆదాయ వనరులను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్ జి ఎస్ ఏ)కింద 5 కోట్ల రూపాయల నిధులను సమకూర్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెల్లడించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ ఫరీద్ జైద్ లతో కలిసి కూచిపూడి గ్రామం, నాట్య కళ అభివృద్ధి అంశాలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూచిపూడి గ్రామ ఆర్థిక అభివృద్ధికి, ఆదాయం పెంపుదలకు5 కోట్ల రూపాయలను కేటాయిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ వి ఆర్ కృష్ణ తేజ నుండి ఉత్తర్వులు అందాయన్నారు.కూచిపూడి గ్రామంలో కూచిపూడి నాట్యకళకు పునర్జీవం పోయుటకు, పూర్వ వైభవం తీసుకోవచ్చుటకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కేరళలోని కళా మండలం, అడయార్ లోని కళాక్షేత్రం, కర్ణాటకలోని నృత్య గ్రామం మాదిరిగా కూచిపూడి లో ఒక స్వతంత్ర సంస్థను నెలకొల్పి దాని ద్వారా అన్ని కార్యకలాపాలు శాశ్వతంగా నిలిచే విధంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదికను రూపకల్పన చేయాలన్నారు.ముఖ్యంగా కూచిపూడి గ్రామంలోని గురు శిష్య పరంపరను కొనసాగించే విధంగా వారసత్వ కుటుంబాలను ప్రోత్సహించాలన్నారు. వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాల్సి ఉందన్నారు. కూచిపూడి అగ్రహారంలో వ్యక్తిత్వ వికాసం, కూచిపూడి బ్రాండింగ్, మార్కెటింగ్ చేసేందుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. కూచిపూడి గ్రామానికి వచ్చే ఔత్సాహికులు ఒకటి రెండు రోజులు ఆ గ్రామంలో ఉండేందుకు వీలుగా విడిది గృహాలను కమ్యూనిటీ హాల్ లను గుర్తించాలన్నారు. వారు కూచిపూడి నాట్య దుస్తులను ధరించి సెల్ఫీలు గాని నాట్యం చేసే ఫోటోలు వీడియోలు తీసుకునేందుకు, వేదికలు, ఫోటో బూతులు తదితర ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు.

కూచిపూడి గ్రామస్తులు కూచిపూడి నాట్యకళకు అవసరమైన గజ్జలు,దుస్తులు, జడలు, గిల్టు నగలు ఇతర వస్తువులు తయారు చేయుటకు తద్వారా వారి జీవనం ప్రమాణాలు పెంపొందించుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కూచిపూడి గ్రామంలో రహదారుల వెంబడి భవనాలపై కూచిపూడి నాట్య చిత్రాలతో రంగులు వేయాలన్నారు.కూచిపూడి గ్రామంలో ప్రవేశించగానే ఒక కళాత్మకమైన ఆహ్వాదకర వాతావరణం ప్రతి ఒక్కరి మదిలో మెదిలే విధంగా కూచిపూడి గ్రామం రూపుదిద్దుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు డి ఆర్ డి ఏ పి డి హరిహరనాథ్ జెడ్పిసిఈఓ కే.కన్నమ నాయుడు డీఈవో పీవీజే రామారావు డిప్యూటీ ఈవో పద్మారాణి, మొవ్వ ఎంపీడీవో విమాదేవి తహసిల్దార్ మస్తాన్ ఎంఈఓ శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.



## వాసవి అమ్మవారి ఆలయానికి భూమి పూజ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గురప్ప చెరువు వద్ద శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సతీమణి విజయలక్ష్మి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అతిథులను కమిటీ పెద్దలు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వర రావు, ఎంపీపీ తుంగల సుమతి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, పొట్టి శ్రీరాములు సమితి జాతీయ అధ్యక్షులు గుడివాడ వేణుగోపాల్, సంఘ గౌరవ అధ్యక్షులు ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), ఉప సర్పంచ్ కోడూరు సత్యానారాయణ, గౌరవ సలహాదారు నంబూరి వెంకటేశ్వరరావు, సంఘ అధ్యక్షులు అద్దేపల్లి నాంచారయ్య, ప్రధాన కార్యదర్శి వేముల నాంచారయ్య, ప్రతినిధులు వేముల వెంకట భాను ప్రకాష్, చెన్నగిరి అయ్యప్ప, మునగాల ఆనంద్ సాయి, పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య ప్రముఖులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బండి రామకృష్ణ సన్మానించిన కూటమి నేతలు




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా డిసిసిబి చైర్మన్ గా నియమితులైన మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ(ఆర్కే )ను అవనిగడ్డ నియోజకవర్గ జనసేన,తెలుగుదేశం పార్టీ నేతలు శనివారం ఘనంగా సత్కరించారు.మచిలీపట్నంలోని ఆర్కే కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని దుశ్శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్, అవనిగడ్డ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి లంకె యుగంధర్ రావు,, కొడాలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకాని మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే ను పరిశీలించిన ఆర్డీఓ బాలకృష్ణ



**నందిగామ, మే 3, మేజర్ న్యూస్:** మండలం లచ్చపాలెం గ్రామంలో జరుగుచున్న రీసర్వే ను నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి కే. బాలకృష్ణ పరిశీలించియున్నారు.రీసర్వేపై రైతులకు అవగాహనా కలిపించి అందరు రైతులు రీసర్వే కార్యక్రమంను ఉపయోగించుకునేలా చూడాలి అని తెలియజేశారు.రీసర్వేలో ఎటువంటి తప్పలు జరగకుండా చూడాలి అని, రైతులు అందరు సహకరించాలి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్, విలేజ్ సర్వేయర్లు, లు, రైతులు పాల్గొన్నారు.

## మండలానికి ఆరు లక్షల అరవై వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**నందిగామ, మే 3, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నందిగామ మండలం మునగచర్ల, ఐతవరం, తక్కెలపాడు గ్రామాలకు 6,60,000 ఆరు లక్షల అరవై వేల రూపాయలు సుమారుగా చెక్కులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నందిగామ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకి నందిగామ మండలంలోని గ్రామంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామమండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్, ఐతవరంతెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ అంకురావు, మునచర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లూరు నాగేశ్వరావు, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధితో మంది నిరాశ్రయుల జీవితాల్లో వెలుగు





**నందిగామ, మే 3, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్‌లో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 35,30,737 (అక్షరాలా: 35 లక్షల 30,737 రూపా యలు) విలువైన చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమినేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల బాధలను అర్థం చేసుకొని వారికి సకాలంలో ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వ విధానాల ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది నిరాశ్రయుల జీవితాల్లో వెలుగు నింపుతున్నాం అని పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారు వీరందరికీ ఈ చెక్కులు ఒక భరోసా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఈదురు గాలులకు ధ్వంసమైన ఇళ్లు

### పరిశీలించిన ఎమ్మెల్యే

**జగ్గయ్యపేట మే 3 మేజర్ న్యూస్ :** శుక్రవారం ఈదురుగాలుల బీభత్సం సృష్టించడంతో జగ్గయ్యపేట పట్టణం శాంతినగర్ ఎన్ ఎస్ వి కాలనీకు చెందిన పోతురాజు సుబ్బారావు ఇంటి సమీపంలో గల చెట్టు కూలి వారి ఇంటి మీద పడటంతో ఇంటి పై కప్పు పూర్తిగా కూలిపోయి వారి యొక్క చేతికి కూడా గాయం అవడం జరిగినది,సంఘటన జరిగిన స్థలాన్ని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య వెళ్లి పరిశీలించి వారికి ప్రభుత్వం నుండి సహాయం అందే విధంగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్ గింజుపల్లి వెంకటరావు, పేరం సైదేశ్వరరావు, తెదేపా నాయకులు గింజుపల్లి కృష్ణ, హరీష్ తదితరులు ఉన్నారు.

## నేడు భగీరథ మహర్షి జయంతి

### విశాఖలోని గాజువాకలో రాష్ట్ర స్థాయి జయంతి కార్యక్రమం

### పాల్గొనున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**విజయవాడ, మేజర్ న్యూస్ :** సగరుల కుల దైవం భగీరథ మహర్షి జయంతిని నేడు (ఆదివారం) రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. దీనిలో భాగంగా విశాఖలోని గాజువాకలో భగీరథ మహర్షి రాష్ట్ర స్థాయి జయంతి నిర్వహించనున్నారు. ఈ జయంతి కార్యక్రమంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత పాల్గొననున్నారు. ఈ సందర్భంగా భగీరథుని విగ్రహాన్ని మంత్రి సవిత ఆవిష్కరించనున్నారు. భగీరథ మహర్షి జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీచేసిన విషయం విధితమే. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీచేశారు.

# 7న విద్యుత్ సౌధా వద్ద 'ప్రజాభేరి'ని విజయవంతం చేయాలి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** విద్యుత్ భారాలు తగ్గించాలని, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ఆపాలని కోరుతూ విజయవాడ సి.పి.ఎం ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు గుణదల విద్యుత్ సౌధా వద్ద నిర్వహించే "ప్రజా భేరి" కార్యక్రమంలో విద్యుత్ వినియో గదారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాద్ కోరారు. స్థానిక శ్రీశ్రీ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ప్రజలకు భారమైన విద్యుత్ సర్దుబాటు చార్జీలను పూర్తిగా రద్దు చేసి, ఆ విధానాన్నే తొలగించాలని డిమాండ్ చేశారు. పెంచిన విద్యుత్ సుంకం తగ్గించాలని కోరారు. అంతేగాక ఆదానీ సంస్థతో చేసుకున్న సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలి. వివిధ సంస్థలతో గతంలో చేసుకున్న ఒప్పందాలను పున: సమీక్షించాలని, స్మార్ట్ మీటర్లు ఆపాలని, పెట్టిన మీటర్లు పూర్తిగా తొలగించాలని కోరుతూ విద్యుత్ వినియోగదారుల వద్ద నుంచి రెండు లక్షల సంతకాలను సేకరించి, తమ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనను నిర్వహిస్తుంది. ప్రజా నిరసనను గుర్తించి, విద్యుత్ ఒప్పందాలు, భారాలను ఉపసంహరించుకోకపోతే, మరో బషీర్ బాగ్ ఉద్యమానికి తెరలేపాల్సి వస్తోంది. మొండిగా ముందుకు సాగితే ఈ ప్రభుత్వాన్ని కూడా ప్రజలు ఇంటికి సాగనంపాల్సి వస్తోంది. కేంద్రంలోని మోడీ అనుసరిస్తున్న విద్యుత్ సంస్కరణలో భాగంగా గత వైసిపి ప్రభుత్వం రూ.32 వేల కోట్ల మేర విద్యుత్ భారాలను జనం నెత్తిన వేసింది. విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మాట తప్పి, ఈ పది నెలల కాలంలో రూ.15,485 కోట్ల మేర ప్రజలపై భారం మోపడం తగదు.

గతంలో ఎప్పుడో వినియోగించిన విద్యుత్‌పై నాలు గు రకాల సర్దుబాటు చార్జీలు వేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. బడా కార్పొరేట్ సంస్థ ఆదానీతో గత ప్రభుత్వం ఏడు వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ 25 సంవత్సరాల పాటు సరఫరా చేసే అక్రమ ఒప్పందం చేసుకుని, తద్వారా ఒక లక్షా 20 వేల కోట్ల భారం విద్యుత్ వినియోగదారులపై పడు తుంది. ఇటువంటి విషమ షరతులను రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రూ. 50 కోట్ల ఎన్నికల ఫండ్ రూపంలో తీసుకొ ని, వైఎస్ జగన్ బీనామి అని గావుకేకలు పెట్టిన సి.ఎం చంద్రబాబు, ఆయన కొడుకు, మంత్రి నారా లోకేష్ మరలా స్మార్ట్ మీటర్లను పెట్టిస్తున్నారని అన్నారు. ఈ తండ్రి, కొడుకు ఇద్దరూ కూడా ప్రజలకు భారమైన స్మార్ట్ మీటర్లు పగలకొట్టాలని గత ప్రతిపక్షంలో ఉన్న కాలంలో ప్రజలకు పిలుపునిచ్చిన విషయం మరిచారా అని ప్రశ్నించారు. నేడు మోడీ, ఆదానీకి భయపడి విద్యుత్ భారాలు మోపుతూ స్మార్ట్ మీటర్లను ప్రభుత్వం బిగిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాభేరి కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిపిఎం పశ్చిమ, సెంట్రల్, తూర్పు సిటీ కమిటీల కార్యదర్శులు బోయి సత్యబాబు, భూపతి రమణారావు, పి కృష్ణ పాల్గొన్నారు.



# నేడు జిల్లాలో జరగనున్న నీట్ పరీక్షలు

### ఎలాంటి అవకతవకలు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలి : కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈనెల 4వ తేదీ ఆదివారం జిల్లాలో జరగనున్న నీట్ పరీక్షలు ఎలాంటి అవకతవకలు లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో నీట్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఈనెల 4 వ తేదీ ఆదివారం నీట్ పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆఫ్లైన్లో నిర్వహించాల్సి ఉందన్నారు. జిల్లాలో మూడు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, వాటిలో మచిలీపట్నంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం, మచిలీపట్నం రుద్రవరంలోని కృష్ణ విశ్వవిద్యాలయం కళాశాల, గన్నవరంలోని వి ఎస్ ఎస్ టి జాన్స్ హెచ్ ఎస్ ఎస్ ఉన్నాయన్నారు. పరీక్షల నిర్వహణకు నోడల్ అధికారులుగా మచిలీపట్నం గుడివాడ ఆర్డీఓ లను, సహాయ నోడల్ అధికారులుగా మచిలీపట్నం, పెడన, గన్నవరం తహసిల్దారులను, పోలీసు ఇన్స్పెక్టర్లను నియమించామన్నారు. అలాగే ఆ మూడు పరీక్ష కేంద్రాలకు ముగ్గురు పర్యవేక్షకులను, ఇద్దరు సమన్వయకర్తలను నియమించామన్నారు. ఈ పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1096 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ఉదయం 11 గంటలకు విద్యార్థులనులోనికి అనుమతించాలని మధ్యాహ్నం 1:30 గంటలకు అన్ని ద్వారాలు మూసివేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పోలీసు అధికారులు సిబ్బంది పరీక్షా కేంద్రానికి ఉదయం 10 గంటలకు చేరుకునేలా సూచనలు జారీ చేయాలన్నారు. విద్యార్థులందరినీ అన్ని విధాల పరిశీలించి పరీక్షా కేంద్రంలోపలికి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి తొక్కిసలాట జరగకుండా, రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లోకి నీట్ పరీక్షకు సంబంధించిన అధికారులు, సిబ్బంది, విద్యార్థులను మాత్రమేలోపలికి అనుమతించాలన్నారు. ఈ పరీక్షా కేంద్రాలలోపలికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఎలాంటి అనుమతి లేదని, ఎలాంటి ఇంటర్వ్యూలు గాని, ప్రకటనలు గాని చేయరాదని స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాలు ఉన్నటువంటి పెట్టెలను చాలా జాగ్రత్తగా పోలీసు భద్రతతో రవాణా చేయాల్సి ఉందన్నారు. ఆర్డీవోలు తహసిల్దార్లు పరీక్షా కేంద్రాలను శనివారం తనిఖీ చేసి నీట్ మార్గదర్శకాల ప్రకారం అన్ని ఏర్పాట్లు సజావుగా చేశారా లేదా అని గమనించాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, పరీక్షా కేంద్రాల సమీపంలో అంతర్జాల కేంద్రాలు గాని జిరాక్స్ కేంద్రాలు గాని మూసివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకుగాను అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సజావుగా చేరుకునే విధంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు ఆర్టీసీ బస్సులను నడపాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి కావాల్సినన్నీ మందులను, అంబులెన్స్ ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పర్యవేక్షకులు వారి పరిధిలో ముందుగా అధికారులు ఇన్విజిలేటర్లతో సమావేశం నిర్వహించి కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు జారీ చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పరీక్షలు నిర్వహించాలన్నారు .ఇన్విజిలేటర్లుగా నియమించబడిన ఉపాధ్యాయులు దరా సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ గూగుల్ మీట్లో జిల్లా ఎస్పి ఆర్ గంగాధర్ రావు, అదనపు ఎస్పి వివి నాయుడు, డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం గుడివాడ ఆర్డీవోలు కె.స్వాతి, జి బాలసుబ్రమణ్యం, సి పి డి సి ఎల్ ఎస్ ఇ సత్యానందం ఆర్టీసీ డి పి టి ఓ వాణిశ్రీ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, సమన్వయకర్త కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ హుస్సేన్, మచిలీపట్నం, పెడన, గన్నవరం తహసిల్దార్లు పాల్గొన్నారు.

# అమరావతి నిర్మాణానికి కేంద్రం అండగా ఉంటామనడం సంతోషకరం







## అద్భుతమైన అమరావతి సృష్టికర్తగా చంద్రబాబు నాయుడు పేరు శాశ్వతం

### 20వ డివిజన్లో రూ.60 వేలు విలువ చేసే ఆర్థిక సహాయాలను అందజేసిన ఎమ్మెల్యే గద్దె రామ మోహన్

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ఆంధ్రుల ఏకైక రాజధాని అయిన అమరావతి నిర్మాణానికి తాము అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించడం సంతోషకరమైన విషయమని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ చెప్పారు. అద్భుతమైన అమరావతిని సృష్టించిన ముఖ్య మంత్రిగా నారాచంద్రబాబు నాయుడు పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచి ఉంటుందని ఆయన అన్నారు. శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్ ఎమ్ హోటల్ ఏరియాలో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అక్కడి వారిని అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి జీవనోపాధి నిమిత్తం ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ రూ.60 వేలు విలువ చేసే ప్లాట్ ఫారం రిక్షా, తోపుడుబండి, టిఫిన్ బండిని తన సొంత నిధులతో కొనుగోలు చేసి వారికి ఉచితంగా అందజేశారు. టిఫిన్ బండిని రూతమ్మ కు, తోపుడు బండిని సామ్రాజ్యంకు,రిక్షా బండిని సూరికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్వయంగా అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఆంధ్రుల రాజధాని అమరావతి కూటమి ప్రభుత్వం నిర్మించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి డిపిఆర్ సిద్ధం చేస్తే నిధులను మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పడం సంతోషంగా ఉందన్నారు. రాజధాని నిర్మాణంలో తాము కూడా భాగస్వామ్యం లు అవుతామని నరేంద్ర మోడీ ప్రకటించడం సంతోషించదగ్గ విషయమన్నారు. అంతే కాకుండా జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి కూడా మరోసారి ఆంధ్రప్రదేశ్కు వస్తానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా రాకుండా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని చెప్పారు. అమరావతి నిర్మాణం చేయకపోవడం వల్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకత తీవ్రత ఏ స్థాయిలో ఉందో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అర్థమైందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదులో ఐటీ అభివృద్ధి ఏ విధంగా జరుగుతుంది అనే విషయాన్ని తెలుసుకోవడానికి తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారులను పంపి తెలుసుకొని గుజరాతిలో అమలు చేసి అక్కడ కూడా ఐటీని తాను అభివృద్ధి చేశానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారని గద్దె రామమోహన్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ విషయాలను జోక్ గా చెప్పిన అవి పచ్చి నిజాలు అని అన్నారు. ఈ విషయాలను మన అందరం గ్రహించి అమరావతి అభివృద్ధి చేస్తున్న విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మనందరం పూర్తిగా సహకరించాలని అన్నారు. అమరావతి నిర్మాణానికి సహకరించడం వల్ల అద్భుతమైన రాజధాని నిర్మాణం చేసుకోవడంతో పాటు ఇక్కడ ఉన్న యువతకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. అమరావతి సృష్టికర్తగా చంద్రబాబు నాయుడు పేరు చరిత్రలో శాశ్వతంగా నిలుస్తుందని, ఉపయోగం మాత్రం ఇక్కడ ఉన్న యువతకు జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి సేవా భావం కలిగిన పార్టీ అని అన్నారు. గల్లా రామారావు కుటుంబ సభ్యులు ప్రతినెల ఇద్దరు పేద కుటుంబ సభ్యులకు నిత్యావసరాలను అందజేస్తున్నారని పేదలకు సహాయం చేస్తున్న గళ్ళ రామారావు కుటుంబ సభ్యులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు పదిమందికి ఆదర్శంగాఉంటాయని అన్నారు. మరికొంత మంది దాతలు ముందుకు వచ్చి పేదలకు సహాయాన్ని అందించాలని ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పీ-4 పథకాన్ని ప్రవేశపెట్టిందని ఈ పథకం ద్వారా ఉన్నత స్థాయిలో ఉన్న వారు లేనివారికి సహాయం చేయడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. పేదలకు సహాయం చేసి వారిని కూడా అభివృద్ధి చేయడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ఇసుక, వ్యాపారం, మద్యం వ్యాపారం, రియల్ ఎస్టేట్ వ్యాపారం అన్నీ తానే చేసి వేల కోట్లను ఆయన సొంత ఖాతాలో జమ చేసుకున్నారని అన్నారు. ఇసుకను ఇతర రాష్ట్రాలకు మళ్ళించి ఇక్కడి కార్మికులకు ఉపాధి లేకుండా చేసి వారి జీవనోపాధిని దెబ్బతీశారని అన్నారు. జనసేన నాయకుడు గుడ్డాటి జయ మాట్లాడుతూ డివిజన్లోని పేదలకు ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ తన సొంత నిధులతో సహాయ కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని అన్నారు. డివిజన్లోని పేద కార్యకర్తకు తనకు సహాయం కావాలని అడిగిన వెంటనే ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పందించి వారికి అండగానిలుస్తున్నారని చెప్పారు. బిజెపి డివిజన్ ఇన్ ఛార్జ్ రాజు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అండగా ఉంటారని చెప్పడానికి ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలే నిదర్శనమని అన్నారు. తమకు సహాయం కావాలని అడిగిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో సహాయం చేస్తున్నారని అన్నారు. సహాయ కార్యక్రమాలే కాకుండా సమస్య ఉందని చెప్పిన వెంటనే ఆ ప్రాంతానికి వచ్చి ఆయన స్వయంగా పరిశీలించి ఆ సమస్యను పరిష్కరిస్తున్నారని చెప్పారు. గద్దె రామ మోహన్ కుమారుడు గద్దె క్రాంతికుమార్ కూడా ఇదే విధమైన సహాయకార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు మోటేపల్లి చిన్న, కొడాలి సాయిబాబు, గోరిపర్తి నామేశ్వరరావు, వేముల దుర్గారావు, గల్లా శ్రీను, బుజ్జమ్మ, లక్ష్మి, మోటేపల్లి శివ, ఏసుబాబు, వనం రెడ్డిరాధా తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 మెయిన్స్ తొలిరోజు పరీక్ష



### 1,801 మంది అభ్యర్థులకుగాను 1,161 మంది హాజరు

### పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, మే 03, మేజర్ న్యూస్ :** ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు శనివారం ప్రారంభం కాగా తొలిరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని, జిల్లాలో మొత్తం 1,801 మంది అభ్యర్థులకుగాను 1,161 మంది (64.46 శాతం) మంది హాజరయ్యారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్నాయి. రాత పరీక్ష (ట్యాబ్ ఆధారిత, డిస్క్రిప్టివ్) ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు జరుగుతుంది. విజయవాడలో ఆరు కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ శనివారం ఉదయం బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఫర్నిచర్, లైటింగ్, తాగునీరు, మరుగుదొడ్లు, మెడికల్ క్యాంప్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పరీక్ష నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. లైజనింగ్ అధికారులు, అసిస్టెంట్ లైజనింగ్ అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలన్నారు. భద్రత పరంగా కూడా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.





## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలకు సన్మానం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో చల్లపల్లి రాజా హైస్కూల్లో ప్రథమ స్థానంలో నిలిచిన డి.రమ్య, అద్దంకి వీర రాజేశ్వరిలను హైస్కూల్ ఉపాధ్యాయులు సన్మానించారు. శనివారం విద్యార్థినిల ఇళ్లకు వెళ్లి మిఠాయిలు అందించి దుశ్శాలువాలతో సత్కరించారు. పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు విద్యార్థినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తెనాలి శ్రీరాములు, మట్టా రాజు, కె. ఆంజనేయులు, జి.కోటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నేతలు ఏలియా, మోహన్ ఉన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999